## ప్రధాని కార్యాలయానికి రాహుల్




# PCW
## తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 128 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 06 మే 2025

## తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ
# పరిచయం చేయాలి



☛మిస్ వరల్డ్ పోటీలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం☛మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణ☛కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం☛ప్రపంచ వ్యాప్తంగా పాల్గొననున్న 116 దేశాలకు చెందిన యువతులు☛దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు☛అతిథులను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్న సీఎం

**హైదరాబాద్,5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఖ్యాతి ని విశ్వమంతటికీ పరిచయం చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి తెలంగాణ ఆతిథ్యం ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నెల 10 వ తేదీ నుంచి తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కాబోతున్న మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు, అతిథులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్నారు. పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారులందరూ వివరాలు 2లో



## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నా...

☛రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
☛రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
☛నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
☛ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
☛కాగజ్‌నగర్ వేదికగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**ఆసిఫాబాద్,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని.. అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ వివరాలు 2లో

## తెలంగాణలో పలుచోట్ల
# భూకంప్రనలు



**హైదరాబాద్,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలం గాణలో పలుచోట్ల భూకంప్రనలు చోటు-చేసుకున్నాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు అయినట్లు-అధికారులు తెలిపారు. వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలు
# కేంద్రాల్లో మరణాలు

☛ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
☛ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
☛అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
☛అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
☛బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,5 (పిసిడబ్ల్యూ న్యూస్):**ధాన్యం కొనుగో లు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యా లను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని వివరాలు 2లో



## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ
- మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టు-బడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది వివరాలు 2లో

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే
# గాడిలో పడుతోంది

☛ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
☛అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
☛ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
☛ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన



**హైదరాబాద్,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం వివరాలు 2లో

### హనుమకొండ 'డిసిసి" పదవి
## మైనారిటీలకు ఇవ్వాలి

- ఈ సారి హన్మకొండ జిల్లా డిసిసి పదవి మైనార్టీలకు కేటాయించండి
- టీ-పిసిసి సంయుక్త కార్యదర్శి, సయ్యద్ రజాలి



**హనుమకొండ, మే 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** గత 35 ఏండ్లుగా కాంగ్రెస్ అంటే మైనారిటీ, మైనారిటీ అంటే కాంగ్రెస్ అనే విధంగా.., కాంగ్రెస్ జెండాను భుజస్కంధాలపై వేసుకొని, అధికారంలోకి తీసుకువచ్చిన మైనార్టీలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి, హనుమకొండ జిల్లా డిసిసి పదవిని మైనారిటీలకు కేటాయించి మైనార్టీలపై ఉన్న ప్రేమను చాటుకోవాలని టి-పిసిసి సంయుక్త కార్యదర్శి సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. అయితే ఒక్కసారి కూడా మైనారిటీలకు డిసిసి అధ్యక్షులు పదవి కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సమర్ధుడైన నాయకుడు అవసరం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జ్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ కి, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మైనార్టీల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నానని, గతంలో 10 సంవత్సరాలు అధికారంలో లేకున్నా.. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ.. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ కాంగ్రెస్ ఓటు బ్యాంకు ను చెక్కు చెదరనీయకుండా కాపాడింది.. మైనార్టీలే కావున, పార్టీ పెద్దలు, అధిష్టానం ఒక సువర్ణ నిర్ణయం తీసుకొని, ఒక అవకాశం 'నాకు ఇవ్వాలని (సయ్యద్ రజాలి)" కోరారు.

## మాక్ డ్రిల్స్ నిర్వహించండి..

☛రాష్ట్రాలకు కేంద్రం సూచన

**న్యూఢిల్లీ,5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్రం సూచించింది.బుధవారం అన్ని రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పంది ంచాలో తెలపాలని సూచన చేసింది. స్వీయ రక్షణపై విద్యార్థులు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. వైమానిక దాడులపై అవగాహన కల్పించాలని తెలిపింది.



PCW తెలుగు దినపత్రిక
మంగళవారం 06 మే 2025

## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూమి కంపించినట్లు– సమాచారం అందుతోంది. ఈ భూకంప్రనలు కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల సుల్తానాబాద్ లో వచ్చినట్లు– తెలుస్తోంది. అలాగే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారంలో కూడా భూమి కనిపించినట్లు– తెలుస్తోంది. భూమి ఒక్కసారిగా ప్రకంపించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే ఆస్థి, ప్రాణ నష్టం లాంటి సంఘటనలు జరగలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ– అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ– జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీవల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ– అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉగ్రదాడి తర్వాత భారత్ ఇప్పటివరకు సైనికంగా బదులివ్వకపోయినా.. పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి దిగ్బంధిస్తోంది. సింధునది జలాలను అడ్డుకోవడం ద్వారా ఇప్పటికే పొరుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా తాజాగా.. బగలిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీరు వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు నీరందడం లేదు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

- భూసారాన్ని పెంచితేనే మనుగడ
- ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల

**వికారాబాద్,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు– ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్ధరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు– అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు– రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



## తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రతి కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్‌వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగాలన్నారు. మిస్ వరల్డ్ కార్యక్రమానికి వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు హైదరాబాద్‌లో వారు పర్యటించనున్న చార్మినార్, లాడ్‌బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రటేరియట్ తెలంగాణ తల్లి వంటి ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. వారికి అవసరమైన రవాణా, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలన్నారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం రాకూడదన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరఫున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలన్నారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్‌లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలన్నారు. ఈ సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, రాష్ట్ర డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

(మొదటి పేజీ తరువాయి)

రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు– చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు– తెలిపారు. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సిటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు– ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యునికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు– కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శిం చారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు– చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. ఈఈఒ అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరికైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి–2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు– చెల్లించామని అన్నారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన పక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

## ప్రధాని కార్యాలయానికి రాహుల్

- సిబిఐ డైరెక్టర్ ఎంపికపై భేటీ



**న్యూఢిల్లీ,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్)** :ప్రధానమంత్రి నరేంద్రమోదీతో కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్లో విపక్ష నేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ప్రధాని మోదీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా సీబీఐ డైరెక్టర్ ఎంపికపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అటు–, పహల్గాం దాడికి సంబంధించి పాకిస్థాన్ తో అనుసరించాల్సిన విషయాలపై కూడా వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్టు– సమాచారం. వీటితో పాటు పలు కీలక అంశాలు కూడా ఇరువురు నేతల మధ్య చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం రాహల్ ప్రధాని కార్యాలయానికి వెళ్లారు. కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కొత్త చీఫ్‌ని ఎంపిక చేసేందుకు నిర్వహించిన భేటీలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని కార్యాలయంలో నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన సీబీఐ డైరెక్టర్ నియామక కమిటీ– సమావేశానికి రాహుల్‌తో పాటు– సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా హాజరయ్యారు. ప్రస్తుత సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలం మే 25న ముగియనున్న తరుణంలో కొత్త చీఫ్ ఎంపికపై చర్చించినట్లు– తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల నియామక కమిటీ–లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ సిఫారసు మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ డైరెక్టర్ నియామకాన్ని చేపడుతుంది.

# ఆపదలో ఆత్మబంధువు సీఎం రిలీఫ్ ఫండ్

- ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి
- కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు ముందుకు రావాలి
- ఎన్ కౌంటర్లే చేస్తాం అనడం హేయమైన చర్య!
- ప్రభుత్వానికి పట్టువిడుపులు ఉండాలి
- ప్రపంచ సుందరి పోటీలకు అవసరమైన వసతులు మాత్రమే ప్రభుత్వం కల్పిస్తుంది
- రాజకీయలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ






**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేదవారికి వైద్యంలో.. ఆపదలో ఆత్మబంధువుగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తోందని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబందించిన 111మంది లబ్ధిదారులకు 38లక్షల 22వేల 500 రూపాయల విలుగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎల్ఓసీలను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందాలి అనుకునే వారు నేరుగా తనను కానీ, తన కార్యాలయంలో గాని సంప్రదించాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు, అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడానికి, అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తున్నాని తెలిపారు. నియోజకవర్గానికి రూ. 3వేల 500ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వాటికీ సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుందని అన్నారు. మన నియోజకవర్గానికి అదనంగా మరో 1500ఇల్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరడంతో అందుకు సీఎం గారు స్పష్టమైన హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 600 అడుగులకు మించకుండా కట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రచారం చేసుకొని లక్ష ఇల్లు కూడా కట్టలేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వేలేరు మండలం పిచరలో 132/33 కేవి సబ్ స్టేషన్ ను 24కోట్లతో నిర్మాణం అవుతుందని మరో మూడు నెలలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దింతో పాటు ధర్మసాగర్ మండలం రాయగూడెం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, జఫర్ గడ్ మండలం సాగరం, చిల్పూర్ మండలం కొండాపూర్, చిల్పూర్ మండలం లింగంపల్లి 33/11కేవి సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నట్లు మొత్తం దాదాపు 35కోట్లతో నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు రాకుండా పనులు చేపట్టినట్లు వివరించారు. అలాగే సీఆర్ఆర్ గ్రాంట్ కింద 14కోట్లతో నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టినట్లు ఇవి జూన్ లోపు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో సన్నాలకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల మన్ననలు పొందుతున్న పథకం సన్న బియ్యం పంపిణీ పథకమని కొనియాడారు. పేద ప్రజల కడుపు నింపుతూ, సంతృప్తి నిచ్చే పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పేద ప్రజల సంక్షేమంలో వెనక్కి తగ్గకుండా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి పట్టువిడుపులు ఉండాలని సూచించారు. కేవలం ఎన్ కౌంటర్లతోనే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. బీజేపీ ప్రభుత్వం శత్రు దేశంతో కాకుండా స్వంత ప్రజలపైనే దాడులు చేయడం హేయమైనగా అభివర్ణించారు. ప్రపంచ సుందరి పోటీల ద్వారా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలకు అవసరమైన వసతులు మాత్రమే కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, మే 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** జఫర్ గడ్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి కౌసల్య మృతి చెందడంతో.., ఈ విషయం తెలుసుకుని, సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక కయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి పార్థివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ఆహ్వానించిన గౌడ నేతలు



**హనుమకొండ, మే 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు ఇల్లంద గ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులు గ్రామం లోని ఈ నెల 12న జరిగే శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి రావాలని ప్రత్యేక ఆహ్వాన పత్రిక ను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కి అందజేశారు. గౌడ సంఘ కుల పెద్ద మనుషులు సమ్మెట సూర్యనారాయణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సట్ల సూర్యనారాయణ గౌడ్, గౌడ సంఘ డైరెక్టర్ కత్తి వేణు గౌడ్, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణీ

**హనుమకొండ, మే 5 (పీసీడబ్ల్యూ న్యూస్):**కాజీపేటలో జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో ప్రతినెల చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సాయంత్రం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ల సమీపంలో ఉన్న నిరుపేదలకు నిలువ నీడ లేకుండా ఉన్న వారికి ఆహారపొట్లాలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై నిరుపేదలకు హార పొట్లాలు అందించారు. ప్రతి నెల జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మరియదాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో చేయుచున్నాము పేదల ఆకలి తీర్చడానికి నజరేయుడైన ఏసుక్రీస్తు బోధనలను విని మరియదాసు దాతల సహాయంతో ఈ కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయం అని పసునూరి మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూరయ్య, సెక్రెటరీ క్రిస్టఫర్, ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, మేకల ఉపేందర్, సి పాల్, దేవర శ్రీనివాస్, పాస్టర్ హెూసయ్య, జవాజి నరేందర్ పాత రవీందర్, పొడిశెట్టి జార్జి, తదితరులు పాల్గొని ఆహార పొట్లాలు అందజేశారు.



# సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

- కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.
- బీఆర్ఎస్, బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి
- 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారం
- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి





**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..... కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి పదవులైన ముందుగా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు చేశారన్నారు. అయినప్పటికీ ఆ అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని ఎంపీ తెలియజేసారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అప్పుల కుప్పకి రాష్ట్రనికి ఇప్పుడు ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే అని ఆ బలంతోనే సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలను రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పుడు పరిష్కరించుకుంటున్నామని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే సాధ్యమైందని ఎంపీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, రైతులకు రూ. 2 లక్షల దాకా రుణమాఫీ వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత పట్టిష్టం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కొ సైనికుడిలా పని చేయాలని అన్నారు. పాలకుర్తి శాసన సభ్యురాలు నాకు అత్యంత ఆత్మీయురాలని ఎంపీ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చంద్రారెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అబ్జర్వర్లు అద్దంకి దయాకర్ రావు, బక్కిని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్లు నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమిర్ అలీ ఖాన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తానీయులు, ఇతరులు దేశం విడిచి వెళ్లిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు వినతి






**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. అట్టి ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, అదే విధంగా జిల్లాలో బంగ్లాదేశ్ నుండి వచ్చి అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను, ఇతర విదేశీ పౌరులను గుర్తించి వెంటనే వారిని వారి స్వదేశానికి తిరిగి పంపించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కి, వరంగల్ పోలీస్ కమిషనర్ కి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు, దొంతి దేవేందర్ రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

### - 30000 రూపాయల మద్యం స్వాధీనం

**గంగాధర, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని అన్ని బెల్ట్ షాపులపై ఆదివారం సాయంత్రం కాలంలో గంగాధర్ పీఎస్ ఇంచార్జిగా ఉన్న ఎస్ హెచ్ ఓ పి ఎస్ ఐ . స్వాతి మరియూ పోలీస్ సిబ్బంది కలిసి అక్రమంగా బెల్ట్ షాపులు నడుపుతున్న షాపు ల పై తనిఖీ చేసి దార్ల రాజేశం షాపు లో అందదా 24 లీటర్లు, అఖిల చికెన్ సెంటర్ అందదా 18లీటర్లు , కిషన్ షాపు అందదా 7 లీటర్లు , అనుపమ చికెన్ సెంటర్ 23లీటర్లు , హిమ్మత్ నగర్ లో నీ నారాయణ షాపులో అందదా 12లీటర్లు మొత్తం 82 లీటర్లు మొత్తం అందదా విలువ 30,000/- పట్టుకోవడం జరిగింది. వారిపై కేసు నమోదు చెయ్యడం జరిగింది అని ఎస్ హెచ్ ఓ మేడమ్ పెలిపారు .

## సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు



**గంగాధర, మే 5 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధరలో పీఎస్ ఇంచార్జిగా ఉన్న ఎస్ హెచ్ ఓ పి ఎస్ ఐ మేడం స్వాతి మరియూ పోలీస్ సిబ్బంది కలిసి గంగాధర లోని వెంకట యపల్లి, మధుర నగర్ లో సైబర్ క్రైమ్, గంజాయి, CC కెమెరా, దొంగతనల పై అవగాహన కల్పించడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం



**గంగాధర, మే 5(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర్‌లోని లయన్స్ క్లబ్ ఆఫ్ గంగాధర ఆధ్వర్యంలో గంగాధర మండలంలోని వివేకానంద హై స్కూల్లో రేఖాసాగర్ సంతాన సాఫల్య కేంద్రం హాస్పిటల్ కరీంనగర్ వారి నేతృత్వంలో డాక్టర్ కె. రేఖా రాణి గారిచే ఉచితంగా పిల్లలు కాని పెళ్లయిన దంపతులకు కౌన్సెలింగ్ మరియు ఫ్రీగా మెడిసిన్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ శ్రీరామ్ శ్రవణ్, ప్రధాన కార్యదర్శి లయన్ పోలు సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ లయన్ గుడి అనంతరెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు లయన్ ఉడుత శ్రీనివాస,లయన్ ఆళ్ళ విజేందర్ రెడ్డి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగరంలోని డంపింగ్ యార్డ్ సమస్య తీర్చాలి: సిపిఐ

**కరీంనగర్ టౌన్, మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** నగర శివారులోని డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. డంపింగ్ యార్డ్ వల్ల నగరంలో పొగ వ్యాప్తి చెంది ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ తో అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. డంపింగ్ యార్డ్ సమస్య తీర్చకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు పేర్కొన్నారు.



# రైతులను రాజును చేయడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కల్పిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామం నందు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన విశ్వ విద్యాలయం వరంగల్ వారి ఆధ్వర్యంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. మన ప్రజా ప్రభుత్వం లో రైతును రాజు చేయడం లక్ష్యంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమం రాష్ట్ర వ్యాపంగా నిర్వహిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు చెప్పే అవగాహన అంశాలు విషయాలు తప్పకుండా పాటించాలని, అలాగే తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి. అనవసరం మేరకు రసాయనాలను వినియోగించలని, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి. రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారానికి ఉపయోగ పడుతుంది. సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి. పంట మార్పిడి పాటించండి సుస్థిరా ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి. అనే అంశాలను తప్పకుండా రైతులు పాటించాలని కోరారు. తొలుత ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన విశ్వ విద్యాలయం వారి సూచనలతో పంట మార్పిడి తో అత్యధిక దిగుబడి సాధించిన రైతులు దేవేందర్, భాస్కర్, వీరారెడ్డి గార్లను ఎమ్మెల్యే నాగరాజు గారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఉమారెడ్డి, అశ్విని, డీఏవో రవీందర్ సింగ్, ఉద్యానవన అధికారి సుస్మిత, టెక్నికల్ అధికారిక కమలాకర్ ఎమ్మార్వో విక్రమ్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ సునీల్ కుమార్ , ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం సాయి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను పరిష్కరించాలి: కలెక్టర్ ప్రావీణ్య





**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన సదస్సులో పాల్గొన్న చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

**పరకాల, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలంలో వెంకటాపురం గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" రైతుల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చును తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలు వినియోగం, రైతు సోదరులకు రసీదులను భద్రపరుచుకోవడం, పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు,చెట్లను పెంచడం, సాగునీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. వీటితో పాటుగా వెంకటాపూర్ గ్రామంలోని వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి. రాజు ,డాక్టర్ కే .స్వాతి, వ్యవసాయ విస్తరణాధికారులు కాటంరాజు, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, వెంకటాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు

- క్రీ.శే. సోమిశెట్టి వీరభద్రం జ్ఞాపకార్థం



**కురవి: మే 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్ తండ్రి క్రీ.శే. సోమిశెట్టి వీరభద్రం జ్ఞాపకార్థం కురవి బస్టాండులో మే, జూన్ రెండు నెలల కోసం సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆర్టీసీ డిపో డిప్యూటీ సూపరింటెండెంట్ గోపు శ్రీనివాస్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దీంతో బస్టాండ్ కు వచ్చిన ప్రయాణికుల దాహార్తి తీర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం మంచి హృదయంతో ముందుకు వచ్చిన దాత సోమిశెట్టి శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్, స్థానిక నాయకులు ఎర్ర నాగేశ్వరరావు, బాదే సైదులు, అవిరె మోహన్ రావు, దైద భద్రయ్య, బాదె శ్రీనివాస్, కానుగంటి సత్యనారాయణ, బాదె వీరభద్రం, తోట వెంకన్న, కన్నె వెంకన్న, ప్రముఖ రియల్టర్ మాచర్ల ఉప్పలయ్య, ఆర్టీసీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, కొంపెల్లి లక్ష్మీనారాయణ, సంద వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలను తీర్చడానికి వచ్చిన గొప్ప చట్టం భూ భారతి చట్టం

- భూ భారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారన్న ఎమ్మెల్యే నాగరాజు
- ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు







**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్షన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. సోమవారం భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద ఎమ్మెల్యే నాగరాజు సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూ భారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ ఛైర్మన్ వెంకటయ్య మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయికుమార్, గ్రామ పార్టీల అధ్యక్షుడు దశరథం, రెవిన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

## కాజీపేట 47వ డివిజన్ రామ్ నగర్‌లో దోమల మందు పిచికారి



**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాజీపేట 47 వ డివిజన్ రామ్ నగర్ ప్రాంతంలో దోమల మందు ఫాగింగ్ ను ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ పర్యవేక్షించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రాంనగర్ ప్రాంతంలో దోమల విపరీతంగా ఉన్నయని, స్థానిక ఎమ్మెల్యే కి అక్కడి ప్రజల ఫిర్యాదు చేయగా.., ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్న ఆదేశానుసారం సోమవారం సాయంత్రం దోమల ఫాగింగ్ మలేరియా డిపార్ట్మెంట్ సభ్యుడు పాత రవీందర్ చేత పాగిని చేయించడం జరిగినది. ప్రజలు కూడా తమ ఇంటి చుట్టూ స్పర్శల ప్రాంతాలలో చెత్తా చెదారం లేకుండా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని పసనూరి మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వై శ్రీనివాస్, మహమ్మద్ రఫీ మతిన్, యాకూబ్, రియాజ్, మధు, ఖలీల్, జవాజి నరేందర్ తదితరులు పాల్గొని రాంనగర్ లో దోమల ఫాగింగ్ చేయించారు.

# అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోండి..

**● కలెక్టర్‌తో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి .... ● సీఎం, గవర్నర్లకు పోస్ట్, మెయిల్ ద్వారా వినతి పత్రాల సమర్పణ..**

**కరీంనగర్,మే05(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయలను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం సమర్పించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ కు పోస్ట్ , మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, సీఎం, గవర్నర్ కి వినతి పత్రంలో విన్నవించిన ప్రధాన అంశాలు ఏమిటంటే... పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, ఐఎస్ఐ, పాకిస్తాన్, ఇంటలిజెన్స్ ఏజెన్సీ, అక్కడి సైన్యం ఆదేశాల మేరకు ఈ క్రూరమైన దాడి ప్రణాళిక బద్ధంగా జరిగిందనే సమాచారాన్ని తెలియజేశారు. ఈ హేయమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుందని, ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడు లేనివిధంగా కఠినమైన చర్యలు చేపట్టాలని నిర్ణయం



తీసుకొని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు, దేశాల పై కఠిన వైఖరితో ఉన్నారని, ఆ దిశలో సంకల్పాన్ని నెరవేర్చేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం, పాకిస్తాన్తో దౌత్య సంబంధాలను తగ్గించి పరిమితం చేయడం, పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేయడం, పరిమిత గడువులోగా వారిని దేశం నుండి బహిష్కరించడం వంటి అనేక చర్యలు తీసుకుందని వివరించారు. అలాగే ఏప్రిల్ 25వ తేదీన హెూం మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, ఫారిన్ యాక్ట్ నిబంధనల అధికారాలను ఉపయోగించి, పాకిస్తానీ దీర్ఘకాలిక పౌరులకు వీసా సేవలను నిలిపివేయాలని నిర్ణయించారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న , వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని కోరారు. ఈ మొత్తం విషయం జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన, తీవ్ర అంశమైనందున అలాంటి వ్యక్తుల



వివరాలను జాబితా చేసి వెంటనే వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గంగా డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం గంగాడి కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో జిల్లాలో ఉగ్రవాదుల కదలికల విషయాన్ని , జరిపిన పలు దాడుల అంశాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసి ప్రస్తావించారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను ఆ దేశానికి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అలాంటి వారందరినీ గుర్తించి, తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు చెప్పారు. ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, కటకం లోకేష్, వైద రామానుజం, బండ రమణారెడ్డి, లెక్కల వేణుగోపాల్, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ, ప్రవీణ్ , లడ్డు ముందడ, చిట్టిబాబు, పొన్నాల రాము, దేవి శెట్టి నవీన్, శ్రీకాంత్ లతోపాటు మహిళా నాయకురాలు మామిడి చైతన్య, బండారి గాయత్రి పాల్గొన్నారు.

## అన్నదాతను ఆగం చేసిన అకాల వర్షం



**టేక్మాల్, మే 05 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నదాతలను అకాల వర్షం ఆగం చేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట సోమవారం వర్షార్పనమైంది. చేతి కందిన పంట విక్రయానికి సిద్ధంగా ఉండగా అకస్మాత్తుగా కురిసిన వర్షానికి తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలు నత్త నడకన నడవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ధాన్యాన్ని.కళ్ళల్లో . రోడ్లపై ఆరబోసి రాత్రి.పగళ్ళు ధాన్యం కల్లాల కాడ కాపలా కాస్తున్నారు. రాత్రి సమయంలో ఉరుములు మెరుపులతో కురుస్తున్న వర్షం కారణంగా రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతన్నలు పడే గోసను అర్థం చేసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

## గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న బాలు కాంపల్లి

**ఖమ్మం, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** హైదరాబాద్ బిర్లా సైన్స్ భాస్కర్ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరిగిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ అరుణ ఉపాధ్యక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "గద్దర్ ఐకాన్ అవార్డు"ను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కవి, గాయకుడు బాలకృష్ణ అలియాస్ బాలు కాంపల్లి, స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. బాలు కాంపల్లి ఉద్యమ పాటలు, జానపద పాటలు రాస్తూ.. పాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాడు. తెలంగాణనే కాకుండా ఆంధ్రప్రదేశ్. చతీస్ గడ్. కర్ణాటక, ఢిల్లీ, ముంబైయి రాష్టాలలో కూడా తన బృందంతో ప్రదర్శనలు నిర్వహించారు. గల్ఫ్ దేశాలకు వెళ్ళి మోసపోయి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న మహిళలపై పాటలు, బతుకమ్మ పాటలు, జానపద పాటలు, పొలిటికల్, అభ్యుదయ పాటలు రాస్తూ రచయితగా రానిస్తున్నాడు బాలు కాంపల్లి. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, విమలక్క, వేగుగోపాలాచారి, సంస్థ చైర్మన్ అరుణ అశోక్ చేతుల మీదుగా గద్దర్ ఐకాన్ అవార్డు అందుకోవటం జరిగింది. బాలు గద్దర్ అవార్డ్ రావటం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కవులు, కళాకారులు, రెడ్డిగూడెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# రెస్టారెంట్లు, స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు



**● పలు రెస్టారెంట్లలో నిల్వచేసిన 32 కిలోల కుళ్ళిన మాంసం సీజ్**

**హనుమకొండ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో సోమవారం టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీశికలతో కూడిన బృందం హనుమకొండ పట్టణంలో గల ఫుడ్ ఆన్ ఫైర్, ల్యాండ్ మార్క




రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ రెస్టారెంట్ల నందు వంట గది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, మురికితో దుర్వాసన కలిగిన రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, సుమారు రూ. 45వేల రూపాయల విలువ కలిగిన 32 కిలోల నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ కాలం చెల్లిన ఐస్ క్రీములు, పాల ప్యాకెట్లు, మసాలాపొడులు, లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన కార్న్,కొబ్బరి పొడి, ఇతర ఆహార ముడి సరుకులు, ఫంగస్ తో కూడుకున్న కాలీఫ్లవర్,క్యాబేజీ వంటి కూరగాయలను, గుర్తించడం, బిర్యానీ, ఇతర ప్రాసెస్డ్ ఫుడ్స్ తయారీలో మోతాదును మించి హానికర రసాయనాలతో కూడిన రంగులను వాడటం,హెూటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ ఎస్ 2006, చట్టాన్నిఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అనుమానిత శాంపిలను సేకరించి హైదరాబాద్లో గల ల్యాబ్ పంపడం నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ






ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి,రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మంచినీటి బావిలో శవాలలా తేలుతున్న ఇంగ్లీష్ మందులు

**● మంచినీరు విషపూరితంగా మారుతుందని భయాందోళనకు గురవుతున్న స్థానికులు, బావి యజమాని ● సంతకు వెళ్లే మూగజీవాలకు ఈ నీరే జీవనాధారం ● మెడికల్ షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న బావి యజమాని**

**తొర్రూరు ప్రతినిధి, మే 5(పీసీడబ్ల్యు న్యూస్):** ఎంతోమంది పాదచారులకు, మూగజీవాలకు మంచినీటిని అందించే వ్యవసాయ బావి అది. సంత సమయంలో మూగజీవాలకు మంచి నీటిని అందించే బావిలో గుర్తుతెలియని మందుల షాపుల యజమానులు కాలం చెల్లిన మందులను వాటితో పాటు ఇంజక్షన్లు,సిరప్,బాటిళ్లు అనేక అట్ట పెట్టేల బాక్స్ తో కూడిన మందు గోలీలను బావిలోకి విసిరి వేశారు. అలాగే బస్తాలతో కట్టిన కొన్ని మందు గోలీలు బావి ప్రాంతంలో లభ్యమయ్యాయి. మెడికల్ షాప్ యజమానికి విక్రయించిన 6 మెడికల్ రిప్రజెంటేటర్ల పేర్లు



వారు చెల్లించిన తేదీలకు రసీదులు దొరికాయి?. ఆదివారం సాయంత్రం ఎవరు ఉండరని ఆలోచనతో మంచినీరు బావి అని కూడా చూడకుండా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని అన్నారం రోడ్డులో గల అచ్యుతండా పక్కనే ఉన్న ప్రధాన రహదారిలో గల వ్యవసాయ మంచినీటి బావిలో గుర్తుతెలియని మెడికల్ షాపుల వారు బావిలో కాలం చెల్లిన మందులను పడేశారు?.సోమవారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు చేరుకున్న యజమాని గుర్రం మహేందర్ కు మంచినీటి



బావిలో శవాలల తేలుతున్న మందు గోలలను చూసి అవాక్కై పోయానని అన్నారు. బావి చుట్టూ తిరిగి చూడగా బావి అంచు భాగంలో బస్తాలు మరికొన్ని ఉండగా తెరిసి చూడడం జరిగిందన్నారు. స్థానిక జర్నలిస్టులకు వాటిని చూపించారు. తన వ్యవసాయ బావిలో ఉన్న నీరు పంట పొలాలకు అలాగే కూరగాయలకు ఈ మంచి నీటిని అందించడం జరుగుతుంది అవి ఇప్పుడు పూర్తిగా విషపూరితంగా మారిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యాధికారులు వెంటనే రంగంలోకి దిగి ఏ

మెడికల్ షాప్ యజమాని ఈ దురాగతానికి పాల్పడినా డో వెంటనే వారిపై చర్య తీసుకొని షాపులు మూసి వేసే విధంగా చూడాలని కోరుతున్నారు. ఈ భావి ప్రాంతంలోనే వ్యవసాయ మార్కెట్ గోదాం ఉండటంతో అక్కడికి కూలీలందరూ ఈ మంచినీటినీ సేవించే వారిని ఇప్పుడు అవి విషపూరితంగా మారిపోవడంతో మూగజీవాలకు సైతం నీరు లేక అల్లాడే పరిస్థితి నెలకొన్నదని ఇంతటి దుర్మార్గానికి ఓడి కట్టిన మెడికల్ షాప్ యజమాని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ బావి





## రక్తదానం 49 సార్లు చేసిన మురళి కృష్ణకు అభినందనలు తెలియజేసిన సతీష్ యాదవ్

**వనపర్తి :మే 05, (పీసీడబ్ల్యూ న్యూస్):** 49 వ సారి రక్తదానం చేస్తున్న పి ఈ టి మురళీకృష్ణ కు ఘనంగా సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్.ప్రజలకు అత్యవసరమైన సేవలలో ఒకటైన రక్తం ఇది ఒకరు తయారు చేసేది కాదు ఒకరూ ఇస్తేనే వస్తుంది అలాంటిది 49 సార్లు ఇచ్చి 49 మందిని రక్షించిన మురళీకృష్ణ సమాజానికి ఎంతో సేవ చేశాడని, రక్తదానం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని కొత్త రక్తం వచ్చి మన ఆరోగ్యం బాగుపడుతుందని కనుక ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆపదలో ఉన్న వ్యక్తులకు ఉపయోగపడి జీవితాంతం రుణపడి ఉంటారని, రక్తదానం చేయాలని మురళి కృష్ణలాంటి వారిని ప్రోత్సహించి ఆపదలో ఉన్న ప్రజలను కాపాడాలని ఐక్యవేదిక తరపున విన్నవించుకుంటున్నామని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎం ఈఓ ధర్మారెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు అహ్మద్, ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, నాయకులు గౌనికాడి యాదయ్య, కురుమూర్తి,శివకుమార్, పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి గిరిజా ప్రయదర్శినికి నివాళులు అర్పించిన మెట్ పల్లి బార్ అసో సియేషన్



**కోరుట్ల మే 05, (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రయదర్శిని ఆకస్మిక మృతి పట్ల సోమ వారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తాను మంథని జూనియర్ సివిల్ జడ్జిగా పనిచే సినప్పుడు కరీంనగర్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జిగా వున్నా ప్రియదర్శిని అందించిన సహకారం,ప్రోత్సాహం మరువలేనిది అ న్నారు.ఆమె ఆకస్మిక మృతి జీర్ణం చేసు కోలేకపోతున్నామనీ ఈ సందర్భంగా కు టుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్య క్తం చేసారు.మెట్ పల్లి సబ్ కోర్టు ఏర్పా టు లో కూడా ఆమె పాత్ర అమోఘం అ ని మేడం చొరవ చూపకుంటే ఇప్పటికీ మెట్ పల్లి స బ్ కోర్టు ఏర్పాటు అయ్యుం డేది కా దని మాజీ బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు గడ్డం శంకర్ రెడ్డి గుర్తు చేసా రు. ఆమె చేసిన సేవల గూర్చి సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు,వెంకట నర్సయ్య,వెంకట స్వామి లు వివరించారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసు నూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోగిటి రా జశేఖర్,గజెల్లి రామ్ దాస్,పడిగేలా శ్రీని వాస్,యుద్ధవీర్, బర్ల లక్ష్మణ్, సోమ భూ మేశ్వర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## గనిపై అంబులెన్స్ సౌకర్యం కల్పించండి: టిబిజికెఎస్

**గోదావరిఖని:మే 05, (పీసీడబ్ల్యూ న్యూస్):**ఆర్జీ1, జిడికె11 ఇంక్లైన్ గని పై టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో సోమవారం 24 గంటలు అత్యవసర సేవలకు అంబులెన్స్ ను వెంటనే గనిపై ఏర్పాటు చేయాలని గని మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ.. కార్మికులు ఎవరైనా గనిలో అస్వస్థతకు గురైనప్పుడు, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే హాస్పటల్ కు చేరవేయలేక అంబులెన్స్ వచ్చేవరకు వేచి చూడడం జరుగుతుందని, బాదితుడిని 30నిమిషాలు ఆలస్యంగా హాస్పిటల్ కి తరలించడం ద్వారా సరైన సమయంలో బాధితునికి చికిత్స చేయలేక పోతున్నారని అన్నారు. చికిత్స అందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని వెంటనే గనిపై ఏర్పాటు చేసి మూడు షిఫ్టులలో అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. టీబీజీకేఎస్ నాయకులు మోదంపల్లి రాజేశం, పల్లె సురేందర్, చంద్రు శ్రీనివాస్, అంబటి శ్రీనివాస్, ఆకారపు వంశీ, మీనుగు సురేష్, మాదాసు శ్రావణ్, కోటిలింగం మహేష్ తో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జయముఖి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

● లేనియెడల ఆందోళన తప్పదు ● 150 తాటిచెట్ల ధ్వంసం ఇంజనీరింగ్ కళాశాల పై ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు ● ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు ● మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ● మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ ● చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు ఆందోళన








**నర్సంపేట, మే 05, (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని మగ్దుంపురం గ్రామం శివారు జయముఖి ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణంలో వున్న తాటివనాన్ని అక్రమంగా కాల్చి ధ్వంసం చేసిన జయముఖి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ముగ్దుపురం గౌడ పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ జయముఖీ కళాశాల ఆవరణలో ఉన్న వందలాది తాటివనంలోని తాటిచెట్లను ఎన్నో సంవత్సరాలుగా కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టంవచ్చి నట్లు దౌర్జన్యంగా సుమారు 150పైగా పెద్ద పెద్ద తాటిచెట్లను, బొత్తలను జెసిబిలు , కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలమైన మాకు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొన్నది అవేదన వ్యక్తం చేశారు. తాటిచెట్లను అక్రమంగా ధ్వంసం చేశారని కళాశాల యాజమాన్యాన్ని అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని గౌడ సంఘం సభ్యులు ఆరోపించారు.కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయి జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు. **ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు.** గీత వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గౌడ కులస్తుల సంబంధించిన తాటివనాన్ని అక్రమంగా నరికి వేయడం పట్ల వారు జీవనోపాధిని కోల్పోతున్నారని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని పలు మండలాలలో కొందరు అక్రమ దారులు రియల్ ఎస్టేట్ పేరుతో, నిర్మాణాల పేరుతో తాటి వనాలను విచక్షణరహితంగా నరికివేస్తు న్నారని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గౌడ కులస్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కోరారు. **చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు,,,** నర్సంపేట మండలంలోని ముగ్ధుపురం గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న సుమారు 150 తాటిచెట్లను అక్రమంగా నరికి,కాల్చివేసి ధ్వంసం చేసిన ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలోని గౌడ సంఘం సొసైటీల ఆధ్వర్యంలో ఉన్న తాటి వనాలలో కొందరు వ్యక్తులు అక్రమంగా తాటిచెట్లను నరికి వేస్తు న్నారని తెలిపారు. జయముకి కళాశాలలో తాటివనాన్ని ధ్వంసం చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే నర్సంపేటలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అది లాబాద్ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు కళాశాల యాజమాన్యం నుండి నష్టపాడియాల వసూ లు చేసి అందజేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.

# పండుగలా ఘనంగా జరిగిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

● అన్నదానం,పండ్ల పంపిణీ,కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు.. ● సుడా కార్యాలయంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...









**కరీంనగర్ టౌన్, మే 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో సుడా ఛైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లలో కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. తెలంగాణ చౌరస్తా, మార్కెట్ రోడ్ వెంకటేశ్వర టెంపుల్ వద్ద కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. హౌజింగ్ బోర్డ్ కాలనీ అనాథ ఆశ్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ ఇంఛార్జి వాడె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ కోమటిరెడ్డికి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు నాయకులు కార్యకర్తలు అభిమానులు.సుడా కార్యాయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నరేందర్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు డివిజన్లలో గ్రామాలలో కేకులు కట్ చేసి,పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కరీంనగర్‌లో సుడా ఛైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని తెలంగాణ చౌరస్తాలో జిల్లా మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజొద్దీన్, కీర్తి కుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ, నాయకులు అబ్దుల్ భారీ, తదితర నేతలు నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర టెంపుల్ వద్ద సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కాంగ్రెస్ నాయకులు వివేక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ అధికార ప్రతినిధి సర్దార్ ధన్నా సింగ్, కొరివి అరుణ్ కుమార్, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. నగరంలోని హౌజింగ్ బోర్డు కాలనీ వీర బ్రహ్మేంద్ర అనాథ ఆశ్రమంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘణంగా జరిగాయి. 7వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాడె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అనాథ వృద్దులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని కరీముల్లాషా దర్గలో మైనార్టీ నాయకులు ప్రార్థన చేశారు. సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని దర్గాలో చాదర్ కప్పి ప్రార్థనలు చేశారు. ఇందులో మసూమ్ ఖాన్ , శహెన్షా , షబానా మహమ్మద్, ఇమామ్, నదిమ్ , హనీఫ్, జాఫర్ పాల్గొన్నారు. నగరంలోని 17వ డివిజన్ విద్యనగర్‌లో కొండగట్టు ఉత్సవ కమిటీ మెంబర్ వారాల నర్సింగం ఆధ్వర్యం లో కేక్ కట్ చేశారు, ఈ కార్యక్రమంలో వాకర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, 24వ డివిజన్ అంబేద్కర్ నగర్, శివాజీ నగర్‌లో కాంగ్రెస్ నాయకులు కుర్ర పోచయ్య, జీడీ రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు, కాగా.. మాతా, శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు నాయకులు, తంగెళ్ల కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు, నగరంలోని సప్తగిరి కాలనీలో చెన్నాడి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా ఛైర్మన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఇందులో ఆ డివిజన్ నాయకులతో పాటు వాడె వెంకట్ రెడ్డి, ఇతర నాయకులున్నారు, నగరంలోని భగత్‌నగర్ భగత్‌సింగ్ విగ్రహం వద్ద నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి ధన్నా సింగ్ సరోజ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో వెన్నం రజితారెడ్డి ఆధ్వర్యంలో, 22వ డివిజన్ సుభాష్‌నగర్ ముల్కల కవిత ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. నగరంలోని నాకా చౌరస్తాలో కాంగ్రెస్ మైనార్టీ ఆధ్వర్యంలో సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. భారీ గజమాలతో నరేందర్ రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డివిజన్లలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజుద్దీన్, జీడీ రమేష్, చెర్ల పద్మ, గుండటి శ్రీనివాస్ రెడ్డి, మూల జైపాల్, లేయిఖ్, అనిల్ కుమార్, ఊరడి లత, షాహెన్షా, మాసూమ్ ఖాన్, ఖమృద్దీన్, మేరాజ్, ఆశ్రఫ్, బారీ, బషీర్, ఖలీల్, జాఫర్, రాజ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఐడీ కార్డు

- 11 అంకెలతో ప్రత్యేక నంబర్ కేటాయింపు
- రైతు రిజిస్ట్రేషన్‌ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి.పుల్లయ్య





**ఖమ్మం, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఫార్మర్ ఐడీ' ప్రాజెక్టు అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యను కేటాయించ నున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి. పుల్లయ్య తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, వి వెంకటాయపాలెం క్లస్టర్ లో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు క్రింద ప్రతి రైతుకు 11 నంబర్ల యూనిక్ ఐడీ కేటాయించి, వారికి ఉన్న భూమి రకం, సాగు, వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో ప్రభుత్వం నమోదు చేయనుందన్నారు. మే 5 నుంచి జూన్ 5 వరకు నెలరోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ విప్లవం రానుందని ఆయన అన్నారు.ఫార్మర్ ఐడీ అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు అని దీనిని ఆధార్ కార్డుతో లింక్ చేయనున్నట్లు తెలిపారు . ఈ 11 అంకెల ఐడీలో రైతు పేరు. ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పట్టాదారు పాస్ బుక్ వివరాలు, భూమి రకం(ఎర్ర నేల, నల్ల నేల, తరి, మెట్ట), సర్వే నెంబర్లు, సాగు చేసిన పంటలు.. పూర్తి సమాచారం నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఐడీద్వారా రైతు సాగు వివరాల చిట్టా అంతా ఒకే క్లిక్ తో తెలుసుకోవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఇది తప్పనిసరి కానుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అవసరంలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. రైతులు విధిగా ఏఈఓ ల వద్దకు వచ్చి ఆధార్ తో పాటు లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలతో వచ్చి నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెంకటాయపాలెం క్లస్టర్ లో జరుగుతున్న రైతు నమోదు కార్యక్రమమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాలబత్తుల శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో కంపించిన భూమి.. భూకంపం అని భయంతో బయటికి పరుగులు తీసిన ప్రజలు..



**కరీంనగర్ జిల్లా, మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం సాయంత్రం 6 గంటల 47 నిమిషాలకు ఉమ్మడి జిల్లాలో భూ ప్రకంపనలు కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాలలో స్వల్ప భూ ప్రకంపనలు ఉలిక్కిపడ్డ ప్రజలు భయంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీసిన జనం రిక్టర్ స్కేల్ పై తీవ్రత 3.9 గా నమోదు ఐదు సెకండ్ల వ్యవధిలో రెండుసార్లు తీవ్రంగా కంపించిన భూమి.. కరీంనగర్ తో పాటు శివారు ప్రాంతాల్లో తీవ్రంగా కంపించిన భవనాలు, ఇండ్లు.. మరియు కరీంనగర్, మనకొండూర్ నియోజకవర్గంలో పలు చోట్ల ఇదురు గాలులు ఉరుములతో కూడిన వర్షంతో వాతావరణ మార్పులకు ప్రజలు అయోమయానికి గురయ్యారు.

## ఘనంగా మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి జన్మదిన వేడుకలు



**చిట్యాల, మే 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర వెంకట రమణారెడ్డి 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది వారి జన్మదిన సందర్భంగా చిట్యాల సివిల్ హాస్పిటల్ లో రోగులకు సిబ్బందికి పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గొర్రె సాగర్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ ప్రధాన కార్యదర్శులు ఎరుకొండ రాజేందర్ మడికొండ రవీందర్రావు మాజీ సర్పంచ్ బైరాం భద్రయ్య దామరవెన నారాయణరావుమాజీ ఎంపిటిసి లు జంబుల తిరుపతి చేరాలా సదానందం KTR సేన మండల అధ్యక్షులు మురారి తిరుపతి మండల్ నాయకులు పాండ్రాల వీరస్వామి కాట్రేవుల కుమార్ చిలుముల రమణాచారీ పెరుమాండ్ల రవీందర్ దామెర రాజు అరపల్లి సమ్మయ్య ల్యాండే శివాజీ చిదిరల సరోజన మైదాము కరుణ వీణవంక శ్రీదేవి ఇజ్జగిరి ఆనందం కంచర్ల కుమార్ ఏడుకొండ రఘు బండారి వైకుంఠం గుండాకరి రాజు కొండ కృష్ణ కూస ప్రశాంత్ రెడ్డి కట్కూరి కుమార్ పిట్టల రాజమౌళి రాము శ్రీపతి రమేష్ వేముల శ్రీను రజిని తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని మండల టౌన్ కమిటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలోరాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతు 51వ జన్మదినం పురస్కరించుకొని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ సారథ్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ,బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, సీనియర్ నాయకులు చిలుముల రాజమౌళి, బుర్ర మల్లేష్ గౌడ్, శృంగారపు రంగాచారి, శనిగరం మొగిలి తదితరులు ఈ వేడుకలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ గణపతికి పెద్ద కళ్యాణం



**హనుమకొండ,మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గణపతి గా బాసిల్లుతున్న కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 27వవసంతోత్సవాలు సందర్భంగా చివరి రోజు సోమవారం స్వామి వారికి విశేషంగా గణనాధునికి ఘన కళ్యాణం నిర్వహించారు బ్రహ్మశ్రీ వేదమూర్తులు పిల్లల మరి మోహనకృష్ణ శర్మ, దేవనూరి శశాంక్ శర్మ, శివ శ్రీనివాస శర్మ, శివ గౌరీశర్మ, అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుని కళ్యాణం అంగరంగ వైభవంగా మంగళ వాయిద్య భక్తుల కోల హల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయవేత్తలు, వైద్యులు పోలీసు ఉన్నత అధికారులు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు పెద్ద కల్యాణం అనంతరం శ్వేతార్కు గణపతి స్వామి వారికి ఎక్కడ లేనటువంటి రీతిలో కేవలం మన దేవాలయంలో జరిగే గానా పట్ట పట్టాభిషేకం నిర్వహించడం జరిగింది. కదంబ సేవ మహారాజ దర్బార్ సేవ ఉంజల్ సేవ పవళింపు సేవ అని, అర్చక వర్యులు టం టం దయాకర్ స్వామి టంటం హరికృష్ణ స్వామి ఆనంద్ కుమార్ త్రి పార్టీ రోహిత్ ఉపాధ్యాయ మనోజ్ త్రిపాటి తదితరులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు భక్తులు దేవాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని భక్తులందరికీ విశేష అన్నదానాన్ని విశేషం కృషిని అందజేశారు.

# ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

- పి యం శ్రీ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**జోగులాంబ మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి లో 500 మార్కుల పైనా సాధించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించడం జరిగింది 2024-25 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 555 సాధించి జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి శివశంకర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువా కప్పి పూల బొకేతో సన్మానించి స్వీట్స్ తినిపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.1000 కి పైగా విద్యార్థులు ఉన్న జిల్లాలోని నాలుగు పెద్ద పాఠశాలల్లో... ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఉత్తీర్ణత శాతం (88%) ఎక్కువ కావటం గర్వకారణం .500 కి పైగా మార్కులు సాధించిన ఎక్కువ మంది విద్యార్థులు 13 మంది ఈ పాఠశాలల్లో ఉండడం అభినందనీయం ఈ విద్యార్థులు గద్వాల జిల్లా తో పాటు తల్లిదండ్రులకు మరియు ఉధ్యాయులకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని ఇలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకట నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు బి. విష్ణు సార్, యువతి, సవరన్న, టి సి నరసింహులు, సునీత బాయి, శివప్రియ, మహేందర్,ప్రశాంత్ మరియు మహేష్, మధు పాల్గొనడం జరిగింది.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

- సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన మెండె శ్రీనివాస్

**గోదావరిఖని:మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆర్జీ1 ఆధ్వర్యంలో జిడికె2, 2ఏ ఇంక్లైన్, ఏరియా వర్క్ షాప్ లలో సమ్మె గోడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు, కార్మికులకు అనుకూలమైన 29 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిందని తక్షణమే కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కోల్ ఇండియా ఒప్పందాలు సింగరేణిలో అమలు చేయాలని, తదితర డిమాండ్లతో ఈ నెల 20న దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని దేశంలోని కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపునిచ్చాయన్నారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నూతన కార్మిక కోడ్ల పేరుతో నాలుగు కోడ్లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికులను టార్గెట్ చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తీసుకున్ననిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును, ప్రశ్నించే హక్కును, ఉద్యోగ భద్రత హక్కులను, జీతాలు పెంచే ఉన్న హక్కులను, యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను సింగరేణి కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు అన్ని ఒక్క తాటి పైకి వచ్చి పోరాటానికి సిద్ధం అవుతున్నాయని అన్నారు. సార్వత్రిక సమ్మె లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఆర్జీ1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, అన్నబోయిన శంకరన్న, పిండం సమ్మయ్య, తాళ్ల శ్రీనివాస్, బూరుల రాములు, జి దుర్గాప్రసాద్, నంది నారాయణ, సంతోష్ కుమార్, బాదే రవి, కే సంతోష్, బొడ్డుపల్లి రవి, బొద్దుల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి :మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోపాల్ పేట్ మండల్ జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి అనారోగ్యం కారణంగా ఆసుపత్రి కి అయిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకోగా 60,000/- రూపాయల చెక్కును చిన్నారెడ్డి అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీజనరల్ సెక్రెటరీ జిల్లెలప్రవీణ్ కుమార్, రెడ్డి,బాలేశ్వర్, పర్వతాలు పాల్గొన్నారు.



## జిడికె ఓసీ 5 ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడి దుర్మరణం





**అక్షరవేదం,మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి ఆర్జీ 1 ఏరియా పరిధిలోని జిడికె ఓపెన్ కాస్ట్ 5 ప్రాజెక్ట్ లో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో వికాస్ యాదవ్ (40) అనే కాంట్రాక్టు కార్మికుడు దుర్మరణం చెందాడు. గుట్కా ఎక్కువగా నమిలే ఇతను లారీ డోర్ తీసి దానిని ఊంచడానికి కిందకు వంగగా, అదుపు తప్పి కిందపడ్డాడు. అదే సమయంలో కిందపడ్డ అతనిపైనుంచి లారీ వెనక టైర్లు వెళ్ళగా వికాస్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

## మాజీ జడ్పీటీసీ విద్యావతమ్మ మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర:మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** మూసాపేట్ మండల కేంద్రంలో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ విద్యావతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆమె భౌతిక దేహానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మండల అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ వనపర్తి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ బాలు నరసింహులు ఎంపీటీసీ సిజి గోవర్ధన్ వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ మాజీ ఎంపీపీ కృష్ణయ్య తిరుపతయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేడు ముషీరాబాద్ కేర్ హాస్పిటల్లో ఉచిత ఆస్థమా పరీక్షలు



**హైదరాబాద్, మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ఆస్థమా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 6న ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ లో 'ప్రతి క్షణం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోండి' పేరుతో ఉచిత ఆస్థమా అవగాహన, స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.భారతి తెలిపారు. సీనియర్ శ్వాసకోశ నిపుణుడు డా.సయ్యద్ అబ్దుల్ అలీంతో కలసి ఆమె మాట్లాడుతూ ఆస్థమా కారణాలు, గుర్తింపు, చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చిన్నారెడ్డితో కర్ణాటక పీసీసీ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా భేటీ

**వనపర్తి: మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో టీ.పీ.సీ.సీ. క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అక్బర్ బాషా ని శాలువాతో సన్మానం చేసిన చిన్నారెడ్డి . కర్ణాటక రాష్ట్రంలో పర్యటించాలని చిన్నారెడ్డి ని ఆహ్వానించిన అక్బర్ బాషా



# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు- అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ- ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు-ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ-ం ఉన్నట్లు- సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్



నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు-తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ-షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు- తెలుస్తోంది. టీ-షర్టు మీద టీ-సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డి ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు- ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ-టె-న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.

# రామయణ మూవీపై సీఎం ఫడ్ణవీస్ ప్రశంసలు

బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణ' సినిమాపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రశంసలు కురిపించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గొప్పది గా నిలిచే చిత్రమని కొనియాడారు. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. బీటౌన్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌ను వేవ్స్ సమ్మిట్‌లో ప్రదర్శించారు. ఈ సినిమా గురించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడనవీస్ మాట్లాడుతూ.. 'భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా కొత్త టెక్నాలజీని జోడించాలని అనుకుంటున్నాం. రామాయణ విషయంలో ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. దాని క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను నమ్ముతున్నానని అన్నారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, కెకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టులుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో పార్ట్ విడుదల కానుంది.




# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక

హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట. ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించు కున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.



# శుభం ఓ మంచి మూవీ...ఆదరించండి



**- నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు-న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.